తెలుగు దినపత్రిక
ప్రభాత jayabheridaily.com
# జయభేరి
ప్రజల పక్షాన అక్షర యజ్ఞం
సంపుటి : 01
సంచిక : 160
పేజీలు : 4
వెల : 4
మల్కాజిగిరి
బుధవారం, 03-01-2024

జయభేరి దినపత్రిక,
జయభేరి ఛానల్ లో
నిఖార్సైన
జర్నలిస్టులుగా
నిలబడాలను
కుంటున్నారా?
ఆసక్తి కలిగిన యువతి
యువకులకు అవకాశం
అనుభవం ఉన్నవారికి
ప్రాధాన్యత
email: jayabherinews@gmail.com,
www.jayabheridaily.com
Call me: 9391 544 889

JB TV జయభేరి




భారత రాష్ట్ర సమితి నేతల భూ కబ్జాలపై యాక్షన్ షురూ అయింది. జిల్లాలో రంగంలోకి ఆఫీసర్లు దిగారని, కూల్చివేతలు ప్రారంభించారని, ఖమ్మం జిల్లాలో భారత రాష్ట్ర సమితి కార్పొరేటర్ పై కేసు నమోదు చేశారని, సూర్యాపేటలో 14 మంది గులాబీ నేతల కబ్జాలపై విచారణకు ఆదేశించారని, నిర్మల్, సిద్దిపేట జిల్లాల్లోనూ ఇదే వ్యవహారం కొనసాగుతోందని..

2 లో

# జీవో 59తో అడ్డగోలు దందా

సంవత్సరాలుగా ప్రభుత్వ స్థలాలను ఆక్రమించుకున్న వారికి మార్కెట్ రేటు కంటే తక్కువ ఫీజు చెల్లిస్తే క్రమబద్ధీకరిస్తామని ప్రభుత్వం ఆఫర్ ఇచ్చింది. కానీ ఈ జీవో 59లో విధానాలు చాలావరకు లోపభూయిష్టంగా ఉండడంతో గులాబీ నేతలు అడ్డగోలుగా పందేరానికి తెర తీశారు. ఎలాగూ అధికారులు కూడా తమ అడుగులకు మడుగులు వత్తేవారు కావడంతో ఎక్కడికక్కడ స్థలాలను ఆక్రమించుకున్నారు. తర్వాత క్రమబద్దీకరించుకున్నారు. అయితే ఈ క్రమబద్ధీకరణకు సంబంధించి అడ్డగోలుగా నిబంధనలను అతిక్రమించడంతో.. ఇప్పుడు ఆ విషయాలు ఒక్కొక్కటిగా తెరపైకి వస్తున్నాయి.

# మెగా డీఎస్సీ అడుగులు




**జయభేరి, హైదరాబాద్, జనవరి 2 :**
మెగా డీఎస్సీ ద్వారా రాష్ట్రంలోని ఉపాధ్యాయ ఖాళీల భర్తీ చేపట్టాలని ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించిన సంగతి తెలిసిందే. ఈ మేరకు 'మెగా డీఎస్సీ' నిర్వహణపై విద్యాశాఖ అధికారులు కసరత్తు మొదలుపెట్టారు. ఈ సారి డీఎస్సీ నిర్వహణ సజావుగా జరిగేలా న్యాయపరమైన సలహాలు తీసుకొని ముందుకుసాగాలని అధికారులు భావిస్తున్నారు. గత ప్రభుత్వం మొత్తం 5,089 పోస్టుల భర్తీకి డీఎస్సీ నిర్వహణకు నోటిఫికేషన్ జారీచేయగా.. ఇందులో స్కూల్ అసిస్టెంట్ 1,739, భాషా పండిట్లు 611, వ్యాయామ ఉపాధ్యాయులు 164, సెకండరీ గ్రేడ్ టీచర్ 2,575 పోస్టులను ఖాళీలుగా చూపారు. గతేడాది ఆగస్టు వరకు ఆ పోస్టులు లెక్కతేలాయి. టెట్ ఉత్తీర్ణులైన వారికే పదోన్నతులు కల్పించాలనే నిబంధన దృష్ట్యా ఇప్పటికే ఉపాధ్యాయులకు పదోన్నతుల ప్రక్రియ నిలిచిపోయి ఉంది. ప్రస్తుతం సర్వీసులో ఉన్న ఉపాధ్యాయులకు టెట్ నిర్వహించి పదోన్నతులు ఇవ్వడం ద్వారా మరో 9 వేల వరకు ఖాళీలు తేలే మిగతా 2 లో

# కలవరపెడుతున్న పార్లమెంట్ ఎన్నికలు

**జయభేరి, హైదరాబాద్, జనవరి 2:**
తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు ముగిశాయి. త్వరలో రానున్న పార్లమెంట్ ఎలక్షన్స్పై పార్టీలు కన్నేశాయి. అయితే రానున్న సార్వత్రిక ఎన్నికలు సీఎం రేవంత్రెడ్డికి పరీక్షగా మారనున్నాయా..? మోదీ మానియాలో బీజేపీ దూకుడు అడ్డుకోవడం రేవంత్కు సవాల్గా మారనుందా..? అసెంబ్లీ ఎన్నికల ఓటమికి రివేంజ్ కోసం ప్రయత్నిస్తున్న బీఆర్ఎస్కు.. రేవంత్ ఎలా చెక్ పెట్టనున్నారు.. ఇప్పుడిదే తెలంగాణ పాలిటిక్స్లో హాట్ టాపిక్గా మారింది.తెలంగాణలో కొత్త సర్కార్ కొలువుదీరి... 20 రోజులు దాటింది. గత ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకువెళ్తూనే.. అభివృద్ధి, సంక్షేమాన్ని పట్టాలెక్కించేందుకు వడివడిగా అడుగులు వేస్తున్నారు సీఎం రేవంత్రెడ్డి. ఈ సమయంలో త్వరలో రానున్న పార్లమెంట్ పరీక్షలు సవాల్గా మారాయి. అసెంబ్లీ గెలుపుతో జోష్లో ఉన్న రేవంత్ రెడ్డికి.. లోక్సభ ఎన్నికల్లో గట్టెక్కడం కత్తి మీద సవాల్గా మారింది.దేశంలో సార్వత్రిక ఎన్నికలకు సమయం దగ్గర పడుతోంది. ఈసారి కాస్త ముందుగానే షెడ్యూల్ వస్తుందన్న ప్రచారం జరుగుతోంది. అయితే షెడ్యూల్ ప్రకారం ఎన్నికలు జరిగినా.. మార్చిలో షెడ్యూల్ వెలువడే అవకాశం ఉంది. ఇందుకోసం ఓవైపు కేంద్ర ఎన్నికల సంఘం ఏర్పాట్లు చేస్తోంది. మరోవైపు కేంద్రంలో హ్యాట్రిక్ కొట్టేందుకు బీజేపీ దూకుడు పెంచింది. దేశంలో మోదీ మానియాతో మూడోసారి



2 లో

# పెట్రోల్ బంక్ ల వద్ద క్యూ



**జయభేరి, హైదరాబాద్, జనవరి 2**
హైదరాబాద్ లో రేపటి నుంచి రెండు రోజులపాటు పెట్రోల్ ట్యాంకర్ల సమ్మె చేస్తుండడంతో పెట్రోల్ బంకుల వద్ద బారులు తీరుతున్నారు. ఇప్పటికే కొంత మంది సమ్మె చేస్తుండగా.. ఇంధన నిల్వలు నిండుకోవడంతో కొన్ని పెట్రోల్ బంకులు మూత పడ్డాయి. మిగిలిన కొన్ని బంకుల వద్ద వద్ద భారీగా క్యూ లైన్ లలో వాహనదారులు కనిపిస్తున్నారు. త్వరలో సార్వత్రిక ఎన్నికలు ఉన్నందున పెట్రోల్, డీజిల్ రేట్లను కేంద్రం తగ్గిస్తుందనే ప్రచారం ఉన్న సంగతి తెలిసిందే. దీంతో చాలా వరకూ పెట్రోల్ బంక్ల యజమానులు.. పెట్రోల్, డీజిల్ ఫుల్ స్టాక్ ఉంచుకోలేదు. దీంతో ఆయిల్ ట్యాంకర్ల యజమానులు సమ్మె చేస్తుండడంతో స్టాక్ ఉంచుకోని పెట్రోల్ బంకుల్లో ఇంధనం నిండుకుంది. బుధవారం నుంచి సమ్మె చేస్తానని ట్యాంకర్ల యజమానులు ముందుగానే ప్రకటించారు. ఈ నేపథ్యంలో రేపట్నుంచి పెట్రోల్, డీజిల్ దొరుకుతుందో.. లేదోనని ఒక్కసారిగా మిగతా 2 లో



2 లో

# 2 వేల కోట్లతో ట్రైనింగ్ సెంటర్

# కాళేశ్వరంలో కలకలం

2 లో





# 64 వేలకు చేరిన బంగారం

**జయభేరి, ముంబై, జనవరి 2:**
గత ఏడాది చివరిలో, అంతర్జాతీయ మార్కెట్లో భారీగా పెరిగిన గోల్డ్ రేటు అదే స్థాయిలో స్థిరపడేందుకు ప్రయత్నిస్తోంది. ప్రస్తుతం, ఔన్స్ (28.35 గ్రాములు) బంగారం ధర 2,072 డాలర్ల వద్ద ఉంది. మన దేశంలో బంగారం ధరలు స్థిరంగా ఉన్నాయి. వెండి రేటులోనూ ఎలాంటి మార్పు లేదు. హైదరాబాద్ మార్కెట్లో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర ₹ 58,550 వద్దకు; 24 క్యారెట్ల బంగారం ధర ₹ 63,870 వద్దకు; 18 క్యారెట్ల బంగారం ధర ₹ 47,900 వద్దకు చేరింది. కిలో వెండి ధర హైదరాబాద్ మార్కెట్లో ₹ 80,000 గా ఉంది. ఏపీ, తెలంగాణవ్యాప్తంగా ఇదే ధర అమల్లో ఉంది.

ప్రభాత
జయభేరి
jayabheridaily.com

▶▶ మొదటిపేజీ తరువాయి

## జీవో 59తో అడ్డగోలు దందా

ప్రభుత్వం మారిపోయిన నేపథ్యంలో ప్రజల నుంచి అధికారులకు ఫిర్యాదులు ఎక్కువయ్యాయి. వాస్తవానికి అంతకంటే రెండు రోజుల ముందే ఖమ్మం జిల్లాలో భారత రాష్ట్ర సమితి పార్టీకి చెందిన ఓ మహిళ కార్పొరేటర్ గొల్లగూడెంలోని మమత ఆసుపత్రి రోడ్డులో 415 చదరపు గజాల ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించడం.. దానిని క్రమబద్ధీకరించుకునేందుకు జీవో 59ని అడ్డం పెట్టుకోవడం.. దానికోసం ప్రభుత్వ అధికారులకు తప్పుడు వివరాలు అందజేయడం.. వంటి విషయాలు వెలుగులోకి రావడంతో ఒక్కసారిగా ఈ జీవో 59 వెనుక ఉన్న మతలబేమిటో చూడాలని ముఖ్యమంత్రి నుంచి ఆదేశాలు వచ్చాయి. దీంతో రంగంలోకి దిగిన అధికారులకు దిమ్మతిరిగే వాస్తవాలు కనిపిస్తున్నాయికెసిఆర్ ప్రభుత్వ హయాంలో జీవో 59ని ఆగమేఘాల మీద తెరపైకి తీసుకొచ్చారు. ప్రభుత్వం వద్ద డబ్బులు లేకపోవడంతో సరికొత్త ఆదాయం మార్గానికి అప్పట్లో రంగం సిద్ధం చేశారు. దాని కోసం జీవో 59 ని ప్రవేశ పెట్టారు. దీని ప్రకారం సంవత్సరాలుగా ప్రభుత్వ స్థలాలను ఆక్రమించుకున్నవారికి మార్కెట్ రేటు కంటే తక్కువ ఫీజు చెల్లిస్తే క్రమబద్ధీకరిస్తామని ప్రభుత్వం ఆఫర్ ఇచ్చింది. కానీ ఈ జీవో 59లో విధానాలు చాలావరకు లోపభూయిష్టంగా ఉండడంతో గులాబీ నేతలు అడ్డగోలుగా పందేరానికి తెర తీశారు. ఎలాగూ అధికారులు కూడా తమ అడుగులకు మడుగులు వత్తేవారు కావడంతో ఎక్కడికక్కడ స్థలాలను ఆక్రమించుకున్నారు. తర్వాత క్రమబద్ధీకరించుకున్నారు. అయితే ఈ క్రమబద్ధీకరణకు సంబంధించి అడ్డగోలుగా నిబంధనలను అతిక్రమించడంతో.. ఇప్పుడు ఆ విషయాలు ఒక్కొక్కటిగా తెరపైకి వస్తున్నాయి. ఉదాహరణకు ఖమ్మం జిల్లా చూసుకుంటే ఈ జిల్లాకు చెందిన అప్పటి మంత్రి అనుచరులు అడ్డగోలుగా భూ దందాలకు పాల్పడ్డారనే ఆరోపణలు ఉన్నాయి. ఆ మంత్రి హయాంలో అధికార పార్టీ నగర అధ్యక్షుడు తన సతీమణిని కార్పొరేటర్ గా గెలిపించుకున్నాడు. ఆ తర్వాత భూ దందాలకు తెరలేపాడని.. అడ్డగోలుగా భూములు ఆక్రమించుకున్నాడనే ఆరోపణలు ఉన్నాయి. పైగా అప్పటి మంత్రి సహకారంతో ఇష్టారాజ్యంగా వ్యవహరించాడు అనే విమర్శలు కూడా ఉన్నాయి. ఇందులో భాగంగా ఖరీదైన ప్రాంతంలో ప్రభుత్వ స్థలాలను తన భార్య పేరుతో క్రమబద్ధీకరించుకున్నాడని.. దీనికోసం ఖమ్మం మున్సిపల్ అధికారులకు కూడా తప్పుడు వివరాలు సమర్పించాడని ఇటీవల వెలుగులోకి వచ్చింది. దీంతో ఖమ్మం జిల్లా కలెక్టర్ విచారణకు ఆదేశించడంతో అసలు విషయాలు వెలుగు చూశాయి. ఫలితంగా అతని భార్య పేరు మీద చేసిన రిజిస్ట్రేషన్ కూడా ఖమ్మం జిల్లా కలెక్టర్ రద్దు చేశారు.. ప్రస్తుతం ఇలాంటి వ్యవహారాలపై విచారణ కొనసాగుతోందిఇక ఈ జీవో 59కి సంబంధించి గతంలో జరిపిన రిజిస్ట్రేషన్ లను తన వద్దకు తీసుకురావాలని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఖమ్మం జిల్లా అధికారులను ఆదేశించారు. ఏమాత్రం వివరాలు లేకున్నా కూడా రెండవ మాటకు తావు లేకుండా ఆ రిజిస్ట్రేషన్ లను రద్దు చేయాలని ఆదేశించినట్టు తెలుస్తోంది. కాగా కేసీఆర్ ప్రభుత్వం జీవో 59ని పేదల కోసం తీసుకొచ్చామని అప్పట్లో చెప్పింది. క్షేత్ర స్థాయిలో పూర్తిగా లబ్ధి పొందింది మాత్రం భారత రాష్ట్ర సమితి కార్యకర్తలు, నాయకులు మాత్రమే.. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ జీవో 59 సంబంధించిన భూ కేటాయింపులను నిశితంగా పరిశీలిస్తోంది. ఇందులో అవకతవకలు ఉంటే ఏమాత్రం ఆలస్యం చేయకుండా వెంటనే ఆ స్థలంలో ఉన్న నిర్మాణాలను కూల్చేస్తుంది. ముఖ్యమంత్రి నుంచి కూడా స్పష్టమైన ఆదేశాలు రావడంతో అధికారులు క్షేత్రస్థాయిలో చాలా వేగంగా అడుగులు వేస్తున్నారు. అయితే రాష్ట్రం మొత్తం ఈ జీవో 59ని అడ్డం పెట్టుకొని అప్పటి అధికార భారత రాష్ట్ర సమితి నాయకులు అడ్డగోలుగా దందాలు చేశారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. అంతేకాదు అధికారులకు అదే స్థాయిలో ఫిర్యాదులు అందుతున్నాయి.

## మెగా డీఎస్సీ అడుగులు

వీలుంది. వీటన్నిటినీ డీఎస్సీలో చేర్చాలని అధికారులు తెలిపారు. వచ్చే మార్చి నుంచి ఉపాధ్యాయుల పదవీ విరమణలో ఖాళీ అయ్యే పోస్టులనూ కలపాల్సి ఉంటుంది. ఈ లెక్కన 19 వేల నుంచి 20 వేల వరకు ఉపాధ్యాయ పోస్టులకు నోటిఫికేషన్ జారీచేయాల్సి ఉంటుందని అధికారులు లెక్కలు వేస్తున్నారు. డీఎస్సీ నిర్వహణకు అవసరమైన కసరత్తు వారం నుంచి 15 రోజుల్లో పూర్తిచేసి సీఎంకు నివేదించాలని విద్యాశాఖ సన్నాహాలు చేస్తోంది. నివేదిక అందిన తర్వాత మరోసారి ముఖ్యమంత్రితో సమావేశమయ్యాక డీఎస్సీ నిర్వహణ తేదీలపై స్పష్టత వచ్చే వీలుంది. ముందుగా ఉపాధ్యాయ పదోన్నతుల కోసం టెట్ని విధిగా నిర్వహించాల్సి ఉంటుంది. టెట్ నిర్వహణలో జాప్యం ఉంటే పదోన్నతుల ద్వారా ఏర్పడే ఖాళీలను ముందే గుర్తించి, వాటినీ కలిపి డీఎస్సీ నిర్వహించే అవకాశాన్ని అధికారులు పరిశీలిస్తున్నారు. గత సెప్టెంబరులో ఇచ్చిన డీఎస్సీ నోటిఫికేషన్కు 1.72 లక్షల మంది నిరుద్యోగులు దరఖాస్తు చేసుకున్నారు. ఈసారి వారి సంఖ్య మరింత పెరిగే వీలుంది. ఫిబ్రవరి లేదా మార్చిలో లోక్‌సభ ఎన్నికల నోటిఫికేషన్ వచ్చే వీలుంది. ఆ లోగా డీఎస్సీ నిర్వహించాలంటే అన్ని రకాలుగా సన్నద్ధం కావాలని... ఎలాంటి ఆటంకాలు లేకుండా న్యాయపరమైన సలహాలు తీసుకోవాలని భావిస్తున్నారు. గత ప్రభుత్వం ఇచ్చిన డీఎస్సీ నోటిఫికేషన్ను కొనసాగించి... పోస్టులు, గడువు పెంచి కొనసాగించే అవకాశాన్నీ అధికారులు పరిశీలిస్తున్నారు. రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో 9,370 ఉపాధ్యాయ ఖాళీలను డైరెక్ట్ రిక్రూట్మెంట్ ద్వారా భర్తీ చేయాల్సి ఉందని గత జులైలో మంత్రివర్గ ఉపసంఘానికి విద్యాశాఖ ఆయా గణాంకాలు సమర్పించింది. అందుకు భిన్నంగా 5,089 పోస్టులకు మాత్రమే నోటిఫికేషన్ విడుదలైంది. దీంతో 4,281 పోస్టులకు కోత పడినట్లయింది. మంజూరైన ఉపాధ్యాయ పోస్టులు 1,22,386 కాగా.. ప్రస్తుతం 1,03,343 మంది పనిచేస్తున్నారు. అంటే 19,043 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. వాటిల్లో స్కూల్ అసిస్టెంట్లో 70 శాతం, హెడ్మాస్టర్ పోస్టులను పదోన్నతుల ద్వారానే భర్తీ చేయాల్సి ఉంటుంది. నోటిఫికేషన్ సమయంలోనే పదోన్నతుల ద్వారా 1947 గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు, 2162 ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, మరో 5,870 స్కూల్ అసిస్టెంట్ ఖాళీలు కలిపి మొత్తం 9,979 భర్తీ చేస్తామని సర్కారు స్పష్టంచేసింది. నోటిఫికేషన్ పోస్టులతో వీటిని కలిపినా మొత్తం 15,068 అవుతాయి. అంటే 3,975 ఖాళీలకు గండిపడింది. విద్యాశాఖ ప్రతిపాదించిన 9,370తోపాటు గత అక్టోబరులో స్కూల్ అసిస్టెంట్లకు హెచ్ఎంలుగా పదోన్నతులు ఇవ్వడం వల్ల మరో 450 ఖాళీలు అదనంగా వస్తాయని విద్యాశాఖ అంచనా వేసింది. ఈ లెక్కన 9,820 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. రాష్ట్రంలో 5,089 పోస్టులతో విడుదలైన గత డీఎస్సీ నోటిఫికేషన్కు మొత్తం 1.77 లక్షల వరకు దరఖాస్తులు వచ్చాయి. ఎన్నికల కోడ్ కారణంగా నియామక పరీక్షలు ఆగిపోయాయి. అయితే పాత నోటిఫికేషన్ రద్దు చేయకుండా.. పోస్టులను పెంచి, అనుబంధ నోటిఫికేషన్ జారీ చేయాలని అధికారులు ఆలోచిస్తున్నారు. వచ్చే ఏడాది జూన్లో కొత్త విద్యాసంవత్సరం ప్రారంభమయ్యేనాటికి ఉపాధ్యాయ ఖాళీల భర్తీ పూర్తయితే విద్యార్థులకు ప్రయోజనం కలిగే అవకాశం ఉంటుంది. ఉపాధ్యాయ పదోన్నతులు పూర్తయితే మరో 8,500 వరకు ఖాళీలు ఏర్పడతాయని విద్యాశాఖ అంచనా వేస్తోంది. అయితే కోర్టు కేసులతో ఆగిపోయిన ఉపాధ్యాయ పదోన్నతులకు, డీఎస్సీకి ముడిపెడితే నియామకాలు మరింత ఆలస్యంకావచ్చు. దీనిపై అధికారులు నిర్ణయం తీసుకోవాల్సి ఉంది.

## పెట్రోల్ బంక్ ల వద్ద క్యూ

వాహనదారులు బంక్లకు పోటెత్తారు. ఈ నేపథ్యంలో పెట్రోల్, డీజిల్ అయిపోవడంతో నగరంలో చాలా చోట్ల పెట్రోల్ బంక్ల యజమానులు నో స్టాక్ అంటూ బోర్డులు తగిలిస్తున్నారు. హిట్ అండ్ రన్ కేసులో రూ.7 లక్షల జరిమానా, పదేళ్ల జైలు శిక్షను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ దేశవ్యాప్తంగా ట్రక్కు, ట్యాక్సీ, బస్సు డ్రైవర్లు చేపట్టిన సమ్మె ప్రభావం పెట్రోల్ బంక్లపై పడ్తుంది. 3 రోజుల పాటు ఈ సమ్మె కొనసాగే అవకాశం ఉండడంతో పెట్రోల్ బంక్ల వద్ద జనం బారులు తీరారు. రెండు రోజులపాటు పెట్రోల్ ట్యాంకర్ల సమ్మె చేస్తుండడంతో పెట్రోల్ బంకుల వద్ద బారులు తీరుతున్నారు. త్వరలో సార్వత్రిక ఎన్నికలు ఉన్నందున పెట్రోల్, డీజిల్ రేట్లను కేంద్రం తగ్గిస్తుందనే ప్రచారం ఉన్న సంగతి తెలిసిందే. దీంతో చాలా వరకూ పెట్రోల్ బంక్ల యజమానులు.. పెట్రోల్, డీజిల్ ఫుల్ స్టాక్ ఉంచుకోలేదు. దీంతో ఆయిల్ ట్యాంకర్ల యజమానులు సమ్మె చేస్తుండడంతో స్టాక్ ఉంచుకోని పెట్రోల్ బంకుల్లో ఇంధనం నిండుకుంది. బుధవారం నుంచి సమ్మె చేస్తానని ట్యాంకర్ల యజమానులు ముందుగానే ప్రకటించారు. ఈ నేపథ్యంలో రేపట్నుంచి పెట్రోల్, డీజిల్ దొరుకుతుందో.. లేదోనని ఒక్కసారిగా వాహనదారులు బంక్లకు పోటెత్తారు. ఈ నేపథ్యంలో పెట్రోల్, డీజిల్ అయిపోవడంతో నగరంలో చాలా చోట్ల పెట్రోల్ బంక్ల యజమానులు నో స్టాక్ అంటూ బోర్డులు తగిలిస్తున్నారు. పార్లమెంటులో ప్రవేశపెట్టిన నూతన భారతీయ న్యాయసంహిత 2023 మోటారు వాహనాల హిట్ అండ్ రన్ చట్టాన్ని తక్షణమే రద్దు చేయాలని లారీల డ్రైవర్లు డిమాండ్ చేస్తున్నారు. హిట్ అండ్ రన్ కేసులో రూ.7 లక్షల జరిమానా, పదేళ్ల జైలు శిక్షను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ దేశవ్యాప్తంగా ట్రక్కు, ట్యాక్సీ, బస్సు డ్రైవర్లు చేపట్టిన సమ్మె ప్రభావం పెట్రోల్ బంక్లపై పడ్తుంది. 3 రోజుల పాటు ఈ సమ్మె కొనసాగే అవకాశం ఉండడంతో పెట్రోల్ బంక్ల వద్ద జనం బారులు తీరారు. సూర్యాపేట హెచ్పీసీఎల్ టెర్మినల్ వద్ద ఆయిల్ ట్యాంకర్స్ వర్కర్స్ అండ్ డ్రైవర్ల యూనియన్స్ ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. నూతన చట్టం డ్రైవర్ల ప్రయోజనాలకు విరుద్ధంగా ఉందని ఆరోపిస్తూ 200 ఇంధన ట్యాంకర్లను నిలిపివేసి లారీ డ్రైవర్లు ఆందోళన చేశారు. దీంతో ఇంధన సరఫరా నిలిచిపోయింది.

# కాళేశ్వరంలో కలకలం



**జయభేరి, కరీంనగర్, జనవరి 2:**

తెలంగాణ రాజకీయాల్లో ఇప్పుడు కాళేశ్వరం కలకలం రేపుతోంది. కాళేశ్వరం ప్రాజెక్టు బండారాన్ని బయట పెట్టడమే లక్ష్యంగా రేవంత్ సర్కార్ అడుగులు వేస్తోంది. దీంతో ఈ వ్యవహారంలో భాగస్వాములైన కీలక కాంట్రాక్టర్లు, అధికారుల గుండెల్లో అజలడి మొదలైంది. లక్ష కోట్ల రూపాయలకు పైగా వ్యయంతో చేపట్టిన కాళేశ్వరం ప్రాజెక్టులో భారీ అవినీతి జరిగిందని, ప్రాజెక్టు డిజైన్లో లోపాల వల్ల, నిర్మాణంలో నాణ్యత పాటించకపోవడం వల్ల ఈ ప్రాజెక్టుకు ముమ్ముందుకూడా ఎన్నో సమస్యలు ఎదురుకానున్నాయని కాంగ్రెస్ పార్టీ మొదటి నుంచి ఆరోపిస్తోంది. గత అసెంబ్లీ ఎన్నికల్లో ఇది ఒక ప్రధాన అంశం కావడంతోపాటు, కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరిన తర్వాత పలువురు కీలక మంత్రులు ఈ అంశాన్ని పదేపదే ప్రస్తావిస్తున్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మేడిగడ్డ వద్ద డిసెంబర్ 29 శుక్రవారం రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్కుమార్రెడ్డితోపాటు కీలక మంత్రులు కోమటిరెడ్డి వెంకట్రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్రెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్బాబు, పొన్నం ప్రభాకర్ తదితరులు.. నీటిపారుదల శాఖ ఉన్నతాధికారులతో పవర్పాయింట్ ప్రజెంటేషన్ ఇప్పించి.. కాళేశ్వరం ప్రాజెక్టులో ఉన్న లోపాలను మరోసారి బహిరంగంగా ఎత్తిచూపారు. ఈ సందర్భంగా కోమటిరెడ్డి వెంకట్రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్రెడ్డిలు చేసిన వ్యాఖ్యలు చూస్తే.. కాళేశ్వరం ప్రాజెక్టు వ్యవహారంలో కింగ్పిన్లా వ్యవహరించిన కాంట్రాక్టర్పై అనుమానాలు మరింత బలపడుతున్నాయి. వెయ్యి కోట్ల రూపాయల విలువ చేసే పంప్సెట్లను స్థానికంగా అసెంబుల్ చేయించి, నాలుగు వేల కోట్ల రూపాయల చొప్పున వసూలు చేశారని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి చేసిన వ్యాఖ్యలు పెను సంచలనం సృష్టించాయి. మంత్రి కోమటిరెడ్డి ఆరోపణలకు తోడు, రెవిన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్రెడ్డి మరో బాంబు పేల్చారు. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన కన్నెపల్లి పంప్హౌస్ గత ఏడాది వచ్చిన గోదావరి వరదలకు మునిగిపోయి, మొత్తం 17 మోటార్లు దెబ్బతిని, ఇందులో ఆరు మోటార్లు పూర్తిగా నాశనం కాగా... వీటి మరమ్మతుకు కావాల్సిన 12 వందల కోట్ల రూపాయల ఖర్చును ఈ పంప్హౌస్ నిర్మించిన కాంట్రాక్టరే భరిస్తారని, 'డిఫెక్ట్ లయబిలిటీ'లో భాగంగా, ఈ బాధ్యత కాంట్రాక్టర్దేనని అప్పటి రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. ఈ ప్రకటనకు విరుద్ధంగా, పంప్హౌస్ రిపేర్ బిల్లులు చెల్లించాలంటూ కాంట్రాక్టర్ దరఖాస్తు చేశారని, ఇది పెండింగ్లో ఉందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్రెడ్డి వెల్లడించారు. సముద్ర మట్టానికి 126 మీటర్ల ఎగువన పంప్హౌస్ నిర్మించాల్సివుండగా, 110 మీటర్ల ఎగువన మాత్రమే పంప్హౌస్ నిర్మించారని కూడా మంత్రి శ్రీనివాస్రెడ్డి ప్రస్తావించారు. అంటే...దాదాపు 50 అడుగుల తక్కువ ఎత్తులో పంప్హౌస్ నిర్మించారు. దీంతో అసలు ప్రాజెక్ట్ డిజైన్ విషయంలో లోటుపాట్లు జరిగాయా అనే అంశంపై చర్చ మళ్లీ మొదలైంది. ఈ సందర్భంగా గుర్తించుకోవాల్సిన ముఖ్య అంశం ఏంటంటే...దాదాపు లక్ష కోట్ల రూపాయల వ్యయమైన కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించి...ఇప్పుడు వార్తల్లోకి వచ్చిన మూడు బ్యారేజీల నిర్మాణ ఖర్చు దాదాపు ఎనిమిది వేల కోట్ల రూపాయలు మాత్రమే. అంటే మొత్తం ప్రాజెక్టు వ్యయంలో, బ్యారేజీల కాంపోనెంట్ పది శాతానికి లోపే ఉంది. అంటే ప్రాజెక్టు వ్యయంలో సింహభాగం ఖర్చయింది ఇతర ప్యాకేజీల మీదే.. అవి కూడా కాంట్రాక్టర్కు బాగా లాభదాయకమైన ప్యాకేజీలే అని మంత్రులు అనుమానాలు వ్యక్తం చేశారు. దీంతో పలు కీలక అంశాలపై విచారణకు రంగం సిద్ధమవుతోంది. అవి ఏంటంటే..

1. అసలు కాళేశ్వరం ప్రాజెక్టు డిటైల్డ్ డిజైనింగ్, ఇరిగేషన్ శాఖ అధికారుల పర్యవేక్షణలో జరిగిందా? లేదా? కింగ్పిన్ కాంట్రాక్టర్ కనుసన్నల్లో జరిగిందా?
2. ప్రాజెక్టు కాంట్రాక్టు మొత్తాన్ని వివిధ ప్యాకేజీలుగా విభజించడం వెనుక కీలకపాత్ర పోషించింది ఎవరు?
3. ప్రాజెక్టులో విలువైన, అత్యంత లాభదాయకమైన ప్యాకేజీలను కింగ్పిన్ కాంట్రాక్టర్ దక్కించుకున్నారా?
4. వివిధ ప్యాకేజీల టెండర్ల నిబంధనలను తనకు అనుకూలంగా రూపొందించడంలో కింగ్పిన్ కాంట్రాక్టర్ కీలకపాత్ర పోషించారా?
5. మంత్రి కోమటిరెడ్డి వెంకట్రెడ్డి ఆరోపించినట్లు... వెయ్యి కోట్ల రూపాయల విలువ చేసే అసెంబుల్డ్ పంప్సెట్కు నాలుగు వేల కోట్ల రూపాయల చొప్పున సొమ్ము చేసుకున్నారా? ఇందులో ఎవరి వాటా ఎంత?
6. డిఫెక్టు లయబిలిటీలో భాగంగా రిపేరు చేయాల్సిన బాధ్యత ఉన్న కాంట్రాక్టర్... మరి ఆ బిల్లులను ప్రభుత్వానికి ఎందుకు సమర్పించారు? ఇందులో ఎన్ని బిల్లులు ప్రభుత్వం చెల్లించింది?
7. నిర్మించాల్సిన దానికంటే 50 అడుగుల దిగువన పంప్హౌస్లను డిజైన్ చేసిన పాపం ఎవరిది? కాసులకు కక్కుర్తిపడి ఇలా చేశారా? లేదా? ఇంజనీరింగ్ నైపుణ్యం లేకుండానే డిజైన్ చేశారా?

ఈ అంశాలన్నింటిలో నిజానిజాలు బయటపడాలంటే... కాళేశ్వరం ప్రాజెక్టుపై సమగ్ర విచారణ జరగాల్సిందేనని ఇంజనీరింగ్ నిపుణులు అభిప్రాయపడుతున్నారు. మేడిగడ్డ బ్యారేజీలో పిల్లర్లు కుంగిన నేపథ్యంలో... ఈ మొత్తం వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపేలా సీబీఐని సీరియస్ ఫ్రాడ్స్ ఇన్వెస్టిగేషన్ సంస్థనూ ఆదేశించాలని కోరుతూ తెలంగాణ కాంగ్రెస్ సీనియర్ నేత నిరంజన్ ఇప్పటికే తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. ఈ విచారణ ఇంకా పెండింగ్లోనే ఉంది. కాళేశ్వరం ప్రాజెక్టుపై ఇటీవల కాలంలో కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ (CAG) కార్యాలయం కూడా విస్తృతంగా అధ్యయనం చేసి, ఒక నివేదికను తయారు చేసే పనిలో ఉన్నట్లు తెలుస్తోంది. కాగ్ నివేదికలో మరిన్ని వాస్తవాలు వెల్లడయ్యే అవకాశం ఉంది. ఈ పరిణామాలన్నీ కింగ్పిన్ కాంట్రాక్టర్లో ఆందోళన కలిగిస్తున్నాయి. రాష్ట్రంలో చేపట్టిన వివిధ ఇరిగేషన్ ప్రాజెక్టు కాంట్రాక్టుల్లో రింగ్మాస్టర్ పాత్ర పోషించినట్లుగా ఆరోపణలు ఎదుర్కొంటున్న ఈ కింగ్పిన్ కాంట్రాక్టర్... గత అసెంబ్లీ ఎన్నికలకు ముందే... రాగల మార్పును పసిగట్టారు. అంతేకాదు.. అధికార మార్పిడితో రాగల ఇతర మార్పులను దృష్టిలో ఉంచుకుని, ముందుజాగ్రత్త చర్యగా కొందరిని ప్రసన్నం చేసుకునే పనిని కూడా ఎన్నికలకు ముందే నిర్వర్తించారు. అయితే.. కాళేశ్వరం ప్రాజెక్టులో భారీ అవినీతి జరిగిందని ముఖ్యమంత్రి రేవంత్రెడ్డితోపాటు, ఆయన మంత్రివర్గంలోని పలువురు కీలక మంత్రులు బలంగా నమ్ముతున్నారు. కాళేశ్వరంపై న్యాయవిచారణ జరిపించనున్నామని ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి ఇప్పటికే స్వయంగా ప్రకటించారు. ముఖ్యమంత్రితోపాటు కీలక మంత్రులు అందరికీ ఈ విషయంపై మంచి "పట్టు" ఉండటమే కాక, ఈ వ్యవహారంలో నిజం నిగ్గు తేల్చాలన్న పట్టుదల కూడా ఉంది. దీనికితోడు, ఈ వ్యవహారంపై హైకోర్టులో విచారణ కూడా పెండింగ్లో ఉంది. ఇదంతా సీరియస్గా జరిగితే మాత్రం.. కింగ్పిన్ కాంట్రాక్టర్కు కష్టకాలం రాకమానదు.! మేనేజ్మెంట్ కళలో ఆరితేరిన కింగ్పిన్ కాంట్రాక్టర్... ఈ ముప్పును ఏ విధంగా మేనేజ్ చేస్తారో చూడాలి!

# 2 వేల కోట్లతో ట్రైనింగ్ సెంటర్

**జయభేరి, హైదరాబాద్, జనవరి 2:**

తెలంగాణ యువతకు నైపుణ్య శిక్షణ ఇవ్వడానికి 'టాటా' టెక్నాలజీస్ ముందుకొచ్చింది. రాష్ట్రంలో సుమారు రూ.2 వేల కోట్లతో స్కిల్ డెవలప్మెంట్కు సంస్థ సంసిద్ధత వ్యక్తం చేసింది. ఈ మేరకు సీఎం రేవంత్ రెడ్డితో సంస్థ ప్రతినిధులు డిసెంబరు 30న సచివాలయంలో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా పలు అంశాలపై సీఎంతో చర్చించారు. రాష్ట్ర యువతకు ఉపాధి ఆధారిత పారిశ్రామిక శిక్షణ ఇవ్వనున్నట్లు సంస్థ ప్రతినిధులు తెలిపారు. స్కిల్ డెవలప్మెంట్ కోసం టాటా టెక్నాలజీస్ సంస్థ ముందుకు రావడం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'రాష్ట్రంలో నైపుణ్యశిక్షణ కార్యక్రమాలు అమలు చేసేందుకు టాటా టెక్నాలజీస్ అంగీకరించింది. దాదాపు లక్ష మంది విద్యార్థులు పరిశ్రమల్లో ఉద్యోగాలు పొందేలా శిక్షణ అందించనుంది. టాటా సంస్థతో కలిసి ప్రభుత్వం పనిచేసేందుకు అధికారులు తగిన ఏర్పాట్లు చేయాలి. రాష్ట్రంలోని ప్రభుత్వ ఐటీఐల్లో ఉన్నత ప్రమాణాలతో కూడిన ఆధునిక కోర్సులను ప్రవేశపెడతాం. యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం. సాంకేతిక కోర్సులు పూర్తిచేసిన వెంటనే ఉద్యోగం, ఉపాధితోపాటు సొంతంగా పరిశ్రమలు ఏర్పాటు చేసుకుని పారిశ్రామికవేత్తలుగా ఎదిగేందుకు అవసరమైన కోర్సులు తీసుకువస్తామని సీఎం అన్నారు.




రాష్ట్రంలోని పారిశ్రామిక శిక్షణ సంస్థ (ఐటీఐ)ల్లో ప్రస్తుతం ఉన్న కోర్సుల స్థానంలో ఆధునిక పారిశ్రామిక అవసరాలతో పాటు ఉద్యోగం, ఉపాధి లభించేలా శిక్షణ కోర్సులు ప్రవేశపెట్టాలని సీఎం రేవంత్రెడ్డి ఆదేశించారు. ఇందుకు ప్రభుత్వం అన్నిరకాలుగా సహకారం అందిస్తుందని స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఎంపిక చేసిన 50 ప్రభుత్వ ఐటీఐల్లో రూ.2000 కోట్లతో ఉపాధి ఆధారిత పారిశ్రామిక శిక్షణ అందించేందుకు టాటా టెక్నాలజీస్ సంస్థ ముందుకు వచ్చింది. 22 స్వల్పకాలిక, 5 దీర్ఘకాలిక కోర్సులకు ప్రణాళిక రూపొందించిన టాటా టెక్నాలజీస్.. రాష్ట్ర వ్యాప్తంగా 50 ఐటీఐ కళాశాలల్లో స్కిల్ డెవలప్మెంట్కు ప్రతిపాదించింది. టాటా టెక్నాలజీస్తో ఒప్పందం చేసుకునేందుకు ఉన్నతాధికారులతో కమిటీని ఏర్పాటు చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి సూచించాం. యువతకు ఇండస్ట్రియల్ ఆటోమేషన్, రోబోటిక్స్, ఐవోటీ, ఆధునిక సీఎన్సీ మిషనింగ్ టెక్నీషియన్, ఈవీ మెకానిక్, బేసిక్ డిజైనర్, వర్చువల్ వెరిఫైయర్, వీఆర్ అసిస్టెడ్ వెల్డింగ్, పెయింటింగ్, అడ్వాన్స్ మాన్యుఫ్యాక్చరింగ్ లాంటి 4.0 పరిశ్రమ ఆధారిత కోర్సుల్లో నైపుణ్య శిక్షణను ప్రభుత్వ ఐటీఐల్లో టాటా సంస్థ అందిస్తుంది. వీటికి అవసరమైన యంత్రాలు, సాఫ్ట్వేర్తో పాటు ప్రతి ఐటీఐలో మాస్టర్ ట్రైనర్లను ఏర్పాటు చేస్తుంది. అయిదేళ్లపాటు ఈ ప్రాజెక్టును ఉచితంగా నిర్వహిస్తుంది. ఆధునిక సాంకేతిక వర్క్షాపులు, అత్యధిక డిమాండ్ కలిగిన తయారీ రంగంలో ఉపాధి కల్పించేందుకు పాలిటెక్నిక్, ఇంజినీరింగ్ విద్యార్థులకు కూడా 22 కొత్త స్వల్పకాలిక, అయిదు దీర్ఘకాలిక కోర్సులను ఈ ప్రాజెక్టులో టాటా అందించనుంది. ఒప్పందం కోసం ఇప్పటికే కార్మికశాఖ టాటా సంస్థతో చర్చలు జరుపుతోంది' అని సీఎం తెలిపారు

# ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేసిన విద్యార్థి సంఘం

**జయభేరి, ఇల్లందు :**

కామేపల్లి మండలంలో జనరల్ వసతి గృహం ఏర్పాటు చేయాలని, జిల్లాకు జనరల్ యూనివర్సిటీ ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే కోరం కనకయ్యకు వినతి పత్రం అందజేసిన విద్యార్థి సంఘ నాయకులు కామేపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలకు అనుబంధంగా జనరల్ హాస్టల్ ఏర్పాటు చేయాలనీ కళాశాల సమయాలకు అనుకూలంగా రవాణా సౌకర్యం కల్పించాలని మరియు ఉమ్మడి ఖమ్మం జిల్లాకు జనరల్ యూనివర్సిటీ ఏర్పాటు డిమాండ్ ను తెలంగాణ అసెంబ్లీ లో చర్చించాలని కోరుతూ పి.డి.ఎస్.యూ పి.వై.యల్ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కోరం కనకయ్య కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఖమ్మం జిల్లాలోని పి.డి.ఎస్.యూ పి.వై.యల్ కార్యదర్శులు వెంకటేష్, రాకేష్‌లు పాల్గొని మాట్లాడుతూ.. కామేపల్లి మండల కేంద్రము నందు ప్రభుత్వ జూనియర్ కళాశాలను 200102 విద్యా సంవత్సరమునందు ప్రారంభించడం జరిగింది కానీ ఈ కళాశాలకు మండలంలోని వివిధ గ్రామాలనుండి విద్యార్థినీ, విద్యార్థులు వచ్చుటకుగాను గత బి.అర్. ఎస్ ప్రభుత్వం సరైన రవాణా సౌకర్యం కలిపించలేదన్నారు. కళాశాలకు సంబందించి ఎస్సి, ఎస్టీ, బిసి బాలికలకు పి.డి. ఎస్. యూ పి. వై. యల్ కమిటీ ల ఆధ్వర్యంలో గతంలో అర్క వి కరుణాన్ 2019 లో బీసీ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో కాలేజీ కి




అనుబంధం గా కస్తూరబ్బ గాంధీ బిల్డింగ్ నందు ఏర్పాటు చేస్తే దానిని ఖమ్మం నగరానికి తరలించడం దూర్మాంగ మన్నారు.

కొత్తగూడెం కేంద్రంగా మైనింగ్ యూనివర్సిటి, భద్రాచలం కేంద్రంగా గిరిజన యునివర్సిటీ, ఖమ్మంకేంద్రరంగా. జనరల్యూనివర్సిటీని ఏర్పాటు చేయాలని వివధ రూపాలలో విద్యార్థి, యువజన సంఘాలు అనేక ఆందోళనలు చేస్తే అప్పటి ఉమ్మడి ముఖ్యమంత్రులు 2004 నాటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, 2009 ముఖ్యమంత్రి వై.యస్ రాజశేఖర్ రెడ్డితో పాటు కిరణ్ కుమార్ ముఖ్యమంత్రులనుండి యూనివర్సిటీలు హామీలు ఇచ్చారన్నారు. కానీ స్వరాష్ట్రంలో కూడా కె.జీ టూ పి.జి ఉచిత విద్యా ప్రభుత్వ యూనివర్సిటీ హామి కోసం ఖమ్మం జిల్లా పి. డి. ఎస్. యూ మరియు వామ పక్ష విద్యార్థి సంఘాలు ముఖ్యమంత్రి కె.సి.ఆర్ నిలదీస్తే ఖమ్మం విద్యార్థి లోకాన్ని నిర్బందించి జైళ్ళకు పంపిన దుర్మగుడు కెసిఆర్ అని వారి పై మండిపడ్డారు. కావున ఈ సమస్యను అధిగమించుటకు గాను మండలంలో అత్యధికంగా ఎస్సీ ఎస్టీ పేద మధ్య తరగతి కుటుంబాలు కొనసాగిస్తున్నందున ఎస్టీ, ఎస్టీ, బీసీ విద్యార్థినీ, విద్యార్థులకు వసతిగృహం ఏర్పాటుకు కళాశాల పక్కన ఖాళీగా ఉన్న కస్తూరిబా, బీసీ హాస్టల్ బిల్డింగును కళాశాలకు అనుబంధంగా బాలికలు లేదా బాలుల జనరల్ హాస్టల్ గా ఏర్పాటు చేయాలని కళాశాల సమయాలకు అనుకూలంగా రవాణా సౌకర్యం కల్పించాలని అలాగే ఉమ్మడి ఖమ్మం జిల్లా కేంద్రం లో యూనివర్సిటీ ఏర్పాటు చొరవ చూపించాలని కోరుతున్నాము.. ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యూ నాయకులు లాల్ పాషా, సంతోష్, హతహు సలాం, కృష్ణ శ్రీరామ్, నందు తదితరులు పాల్గొన్నారు.



## కలవరపెడుతున్న పార్లమెంట్ ఎన్నికలు

అధికారంలోకి వచ్చేందుకు ఇప్పటినుంచే వ్యూహాలు రచిస్తోంది. తాజాగా తెలంగాణలో పర్యటించిన అమిత్ షా.. రాష్ట్ర బీజేపీ నేతలకు 10 సీట్లు గెలవాల్సిందేనని టార్గెట్ ఫిక్స్ చేశారు. హైకమాండ్ టార్గెట్ కోసం ఛేదించడం కోసం ఇప్పటికే తెలంగాణ కమలదళం ముందుకెళ్తోంది. ఇక మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి పాలైన బీఆర్ఎస్.. సార్వత్రిక ఎన్నికల్లో పూర్వవైభవం చాటుకునేందుకు తహతహలాడుతోంది. ఇప్పటికే గులాబీ బాస్ కేసీఆర్ పార్లమెంట్ ఎన్నికలపై ప్రత్యేక దృష్టి పెట్టారు. అటు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గెలుపు కోసం సమీక్షలు జరుపుతూ.. గెలుపు గుర్రాలను వెతికే పనిలో ఉన్నారు. మరోవైపు బీజేపీ, బీఆర్ఎస్ పార్లమెంట్ ఎన్నికలపై దృష్టి పెట్టగా... కాంగ్రెస్ మాత్రం ప్రస్తుతం పాలనపై దృష్టిసారించింది. తెలంగాణలో కొత్తగా అధికారాన్ని చేపట్టిన కాంగ్రెస్ పార్టీ... ఇంకా పూర్తిస్థాయిలో క్యాబినెట్ విస్తరణ కూడా జరగలేదు. గత ప్రభుత్వం తెలంగాణను అప్పుల పాలు చేసిందని ఆరోపిస్తున్న సీఎం రేవంత్రెడ్డికి.. రాష్ట్రంలో సంక్షేమ పథకాలను అమలు చేయడం కత్తిమీద సాముగా మారింది. ఈ క్రమంలో ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ప్రజా పాలన ప్రారంభించిన సీఎం రేవంత్రెడ్డికి పార్లమెంట్ ఎన్నికలు సవాల్ విసరడం ఖాయంగా కనిపిస్తోంది. ఈ ఎన్నికలు బీజేపీ, బీఆర్ఎస్కే కాదు.. రేవంత్రెడ్డికి రాజకీయంగా పరీక్షగా మారాయి. ఈ ఎన్నికల్లో గెలిస్తే కాంగ్రెస్ పార్టీలో, తెలంగాణలో తిరుగులేని నేతగా రేవంత్రెడ్డి నిలుస్తారు. లేదంటే సొంత పార్టీ నుంచే రేవంత్ ఊహించని విమర్శలు ఎదుర్కోవాల్సి వస్తుందన్న చర్చ జరుగుతోంది. పార్లమెంట్ ఎన్నికల నాటికి రేవంత్ ఇచ్చిన హామీలు పట్టాలెక్కితేనే.. కాంగ్రెస్కు ప్లస్ అవుతుంది. ఆరు గ్యారంటీల అమలుకు రేవంత్ సర్కార్ వంద రోజులను టార్గెట్గా పెట్టుకుంది. ఈ లెక్కన మార్చి రెండో వారంలో రేవంత్ వంద రోజుల పాలన పూర్తి అవుతుంది. దీంతో ఆరు గ్యారంటీలు అన్నీ క్షేత్రస్థాయిలో పూర్తి స్థాయిలో అమలు కానప్పటికి గ్రౌండ్లో శ్రీకారం చుట్టాల్సిన పరిస్థితి. అయితే ప్రస్తుతం తెలంగాణ రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అప్పుల్లో ఉండటంతో.. ఆరు గ్యారంటీలకు నిధులు ఎలా సమకూర్చుకుంటుంది? వాటిని ప్రజల వద్దకు ఎలా చేర్చాలన్నది కాంగ్రెస్ సర్కార్ను కలవరపెడుతోంది. వాటిలో మహాలక్ష్మిలో ప్రతి పేద మహిళలకు 2 వేల 500 నగదు, రైతు భరోసా, రైతు రుణమాఫీ ఏక కాలంలో చెల్లించడం.. రేవంత్ సర్కార్కు పెద్ద భారంగా కానుంది. మొత్తంమీద అధికారంలో వచ్చామన్న సంతోషం ఓవైపు.. త్వరలో రానున్న పార్లమెంట్ ఎన్నికల భయం మరోవైపు సీఎం రేవంత్రెడ్డిని కలవరపెడుతున్నాయి. గతంలో మల్కాజిగిరి నుంచి ఎంపీగా గెలిచిన రేవంత్కు పార్లమెంట్ ఎన్నికలు కలిసొచ్చి.. సీఎం వరకు నడిపించాయి. ఇప్పుడు అదే పార్లమెంట్ ఎన్నికలు ముఖ్యమంత్రిగా ఉన్న రేవంత్కు ఎలాంటి ఫలితాలను కట్టబెడతాయో చూడాలి.

# ప్రజా పాలన భేషుగ్గా సాగుతోంది

◆ **మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి**

**జయభేరి, జనవరి2:**

అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి అన్నారు. మేడ్చల్ జిల్లా మూడుచింతలపల్లి మండలంలోని కొల్తూర్, నారాయణపూర్ గ్రామాల్లో ఏర్పాటు చేసిన ప్రజాపాలన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. అనంతరం దరఖాస్తు స్వీకరణ కేంద్రాలను మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వజ్రేష్ యాదవ్ మరియు జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డితో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు మంచి పాలన అందించడమే ప్రభుత్వ లక్ష్యమని , అందులో భాగంగానే ప్రజాపాలన కార్యక్రమానికి శ్రీకారం





చుట్టిందన్నారు. ఎన్నికలలో ఇచ్చిన హామీలు ఆరు గ్యారెంటీలను అమలు చేసే విధంగా ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. ఇచ్చిన మాట మేరకు ఇప్పటికే ఆరు గ్యారెంటీలలో రెండు గ్యారెంటీలను అమలు చేశారని వెల్లడించారు. దరఖాస్తులు తీసుకోవడానికి వచ్చిన ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వత్సాలాదేవి, తహసీల్దార్ వాణిరెడ్డి, ఎంపీవో సునిత, వైస్ ఎంపీపీ మంద శ్రీనివాస్ రెడ్డి, సర్పంచులు శిల్పాయాదగిరి, రాంచంద్రయ్య, ఎంపీటీసీ అఖిలేష్ రెడ్డి, నాయకులు నర్సింహులు, విష్ణుగౌడ్, నవీన్ చారి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




## మీ ప్రేమ.. అభిమానాలు నాపై ఎప్పుడూ ఇలాగే ఉండాలి

**జయభేరి, ఉప్పల్ :**

ఉప్పల్ రామాలయంలో బజార్ అర్జున్ గౌడ్ అయ్యప్ప స్వామి ఇరుముడి కార్యక్రమంలో పాల్గొన్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన ఉప్పల్ గౌడ్ సంఘం సభ్యులు శాలువాతో సన్మానించి, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసినారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి గారు మాట్లాడుతూ.. గౌడ్ సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని, నా మద్ధతు ఎప్పుడు ఉంటుందని తెలియజేసినారు. మీ ప్రేమ, అభిమానాలు నాపై ఎప్పుడూ ఇలాగే ఉండి నాకు మద్దతుగా నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో బజార్ కృష్ణ గౌడ్, బజార్ జగన్నాథ్ గౌడ్, బజార్ మురళి కృష్ణ గౌడ్, పల్లె రాజ్ కుమార్ గౌడ్, అబ్బాగౌని శ్రీనివాస్ గౌడ్, బజార్ హరికృష్ణ గౌడ్, బజార్ హేమంత్ కుమార్ గౌడ్, రంగ భాస్కర్ గౌడ్, గూడూరి రమేష్, బింగి భరత్ గౌడ్, బంగారం లక్ష్మణ్ గౌడ్, పోతవని బాలరాజు గౌడ్, బూత్కూరి సాయి గౌడ్, బూత్కూరి నవీన్ గౌడ్, పంజాల శ్రావణ్ కుమార్ గౌడ్, బింగి బబ్లి గౌడ్, సీతారామ కాలనీ రమేష్ గౌడ్, బద్దం జ్ఞానేశ్వర్ గౌడ్, సీతారామ కాలనీ శ్రీనివాస్ గౌడ్, బండపల్లి వెంకటేష్ గౌడ్, రావుల నవీన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## కారు ఢీకొని వ్యక్తి మృతి



**జయభేరి, జనవరి2:**

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందాడు. ఈ సంఘటన మేడ్చల్ జిల్లా తుర్కపల్లి గ్రామంలోని జీనోమ్ వ్యాలీ పోలీస్ స్టేషన్ పరిధిలో వెలుగు చూసింది. కొల్తూర్ గ్రామానికి చెందిన సంజీవ (37) శామీర్ పేట్ లోని ఎంపిఎన్ఎల్. ఎంటర్ప్రైజర్ అనే కాంట్రాక్టు సంస్థలో పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. రోజు లాగే కంపెనిలో విధులు ముగించుకుని తన ద్విచక్ర వాహనం పై తిరిగి ఇంటికి వస్తుండగా కొల్తూర్ గ్రామంలోని వివేకనంద విగ్రహం వద్దకు రాగానే ఎదురుగా వస్తున్న ఏపి 32 ఏ 755 గల మారుతీ కారు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో సంజీవ అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## ప్రజా పాలన వార్డ్ సభను పరిశీలించిన అదనపు కలెక్టర్

**జయభేరి, మేడిపల్లి :**



రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయనున్న ఆరు గ్యారంటీలకు సంబంధించి దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమంలో భాగంగా పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని వివిధ వార్డుసభలను మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అభిషేక్ ఆగస్త్యా IAS, మేయర్ జక్క వెంకట్ రెడ్డి, కమీషనర్ ఇస్లావత్ నమ్య కలిసి పరిశీలించారు. ఇప్పటివరకు కౌంటర్ల ద్వారా తీసుకున్న దరఖాస్తుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.... ప్రజలకు ఇబ్బందులు లేకుండా దరఖాస్తులు స్వీకరించాలని అధికారులను ఆదేశించారు. ప్రజా పాలన



సదస్సులపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. రేషన్ కార్డు లేని వారి కోసం ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. దరఖాస్తుల స్వీకరణలో సిబ్బంది నిర్లక్ష్యం చేయవద్దని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించడం జరుగుతుందని ఆయన తెలిపారు. అనంతరం మేడిపల్లి బస్తీ దవాఖాన పరిశీలించి అక్కడ అందుతున్న వైద్య చికిత్స,వైద్య పరీక్షలు, మందుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కో అప్షన్ బోడిగే రాందాస్ గౌడ్,నాయకులు ఈశ్వర్ రెడ్డి, డాక్టర్ పి. సుధేష్ణ తదితరులు పాల్గొన్నారు.



## ఉప్పల్ ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎమ్మెల్యే

**జయభేరి, ఉప్పల్ :**

ఎమ్మార్వో కార్యాలయంలో చెక్కుల పంపిణీ అనంతరం పక్కనే ఉన్న ఉప్పల్ ప్రభుత్వాసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసి సమయపాలనకు రానీ డాక్టర్ మీద అసహనం వ్యక్తం చేసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ డాక్టర్లు సమయానికి వచ్చి రోగులకు చికిత్స అందించాలని ఆయన కోరారు సమయానికి రాని డాక్టర్ల మీద ఖచ్చితంగా చర్యలు తీసుకుంటామని పై అధికారుల దృష్టికి తీసుకెళ్తారని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



## ప్రజాపాలన లో పాల్గొన్న సర్పంచ్ చిందు వనజ శ్రీనివాస్ రెడ్డి



**జయభేరి, జనవరి 2:**

మేడ్చల్ జిల్లా శామిర్ పేట్ మండలం లాల్ గడి మలక్ పేట్ గ్రామంలో ప్రజా పాలన కార్యక్రమం కొనసాగుతుంది. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసిన 6 గ్యారెంటీల పథకానికి దరఖాస్తులు చేసుకోవడానికి ప్రజలు బారులుతీరుతున్నారు. కాగా ఈ ప్రజా పాలన కార్యక్రమనికి గ్రామ సర్పంచ్ చిందు వనజా శ్రీనివాస్ రెడ్డి, డిప్యూటీ తహసీల్దార్ ప్రసన్న, సర్వేయర్ వెంకటేష్ లు హాజరయ్యారు. ప్రభుత్వ పాలనను ప్రజలకు చేరువ చేసేందుకు ప్రభుత్వం ప్రజా పాలన కార్యక్రమం చేపట్టిందని వారు వివరించారు. అర్హులైన లబ్ధిదారులు అందరికీ ఈ 6 గ్యారెంటీల పథకానికి దరఖాస్తులు చేసుకోవాలని వారు సూచించారు, ఈ కార్యక్రమంలో కార్యదర్శి వేణుగోపాల్, ఎంఈఓ వసంత కుమారి, సీనియర్ అసిస్టెంట్ అజ్మత్, వార్డ్ సభ్యులు , బిల్ కలెక్టర్లు రంజిత్ గౌడ్,అభిలాష్ రెడ్డి, మల్లేష్,వికాస్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## ప్రజల సంక్షేమం కోసం ప్రజా పాలన

◆ **మేడ్చల్ జిల్లా కలెక్టర్**

**జయభేరి, జనవరి2:**



అర్హులైన వారికి ఆరు గ్యారంటీల ద్వారా లబ్ది చేకూరుస్తూ, ప్రభుత్వ పాలనను ప్రజలకు చేరువ చేసేందుకు వీలుగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్ సూచించారు. తూకుంట మున్సిపాలిటీ లోని 6వ వార్డ్ మరియు దేవర యంజాల్ లోని 13 వ వార్డ్ లో లో కొనసాగుతున్న ప్రజా పాలన కార్యక్రమాన్ని కలెక్టర్ పరిశీలించారు. వార్డులో కొనసాగుతున్న ప్రజా పాలన సభలను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ప్రజల సౌలభ్యం కోసం ఎన్ని కౌంటర్లను ఏర్పాటు చేశారు, దరఖాస్తులను అందుబాటులో ఉంచారా, దరఖాస్తులు నింపేందుకు వాలంటీర్లు, సిబ్బంది ప్రజలకు సహకారం అందిస్తున్నారా, తాగునీరు, కూర్చునేందుకు కుర్చీలు వంటి తగిన సదుపాయాలు ప్రజలకు అందుబాటులో ఉన్నాయా వంటి అంశాలను సిబ్బంది ని అడిగి తెలుసుకున్నారు. ఇప్పటివరకు ఎన్ని దరఖాస్తులు స్వీకరించారు మరియు, ఎక్కువగా ప్రజలు ఏ పథకం కోసం దరఖాస్తు చేస్తున్నారనే వివరాల గురించి అధికారులను ఆరా తీశారు. దరఖాస్తుఫారంలో నిర్దేశించిన వివిధ పథకాలతో పాటు ఇతర అంశాలపై కూడా ప్రజలు సమర్పించే ప్రతి దరఖాస్తును తప్పనిసరిగా స్వీకరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ గౌతమ్, మాట్లాడుతూ.. జిల్లాలోని ప్రతి గ్రామంలో, ప్రతి మున్సిపల్ వార్డుల్లో డిసెంబర్ 28నుండి జనవరి 6వ తేదీ వరకు ప్రజా పాలన కార్యక్రమం సాగుతుందని, గ్రామ, వార్డు సభలను నిర్వహించి ఏర్పాటుచేసిన కౌంటర్ల లో ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు తెలిపారు. దరఖాస్తు పత్రాలకు ఎలాంటి కొరత లేదని, అవసరమైన ప్రాంతాలలో దరఖాస్తు ఫారాలను మరిన్ని ఇచ్చేవిధంగా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. దరఖాస్తు ఫారాలను ప్రభుత్వమే ఉచితంగా అందజేస్తుందని అన్నారు. దరఖాస్తు ఫారాలను బయట డబ్బులు పెట్టి కొనుగోలు చేసుకోవద్దని ప్రజలకు సూచించారు. దరఖాస్తు పత్రంలో రేషన్ కార్డు, ఆధార్ కార్డు సహా అన్ని వివరాలను నింపి ఇవ్వాలని పేర్కొన్నారు. ప్రజా పాలన కార్యక్రమం నిర్వహించే 8 రోజులపాటు ప్రజల నుండి వచ్చిన దరఖాస్తులను ప్రభుత్వ ఆదేశాల మేరకు కంప్యూటరైజ్డ్, డిజిటలైజ్ చేస్తామని అన్నారు. దరఖాస్తులను డిజిటలైజ్డ్ చేస్తున్నప్పుడు తప్పుడు వివరాలు ఉన్నప్పుడు సమస్య తలెత్తుతుందని, అందుకే దరఖాస్తు పత్రంలో సమగ్ర వివరాలు నమోదు చేయాలని ప్రజలకు సూచించారు. దరఖాస్తుల స్వీకరణ కోసం వృద్ధులు, మహిళలు, దివ్యాంగుల కోసం ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేసినట్టు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తుంకుంట మునిసిపల్ కమిషనర్, జైత్ రామ్ , పలువురు అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.



## చెక్కుల పంపిణీ కార్యక్రమం లో పాల్గొన్న ఉప్పల్ ఎమ్మెల్యే




**జయభేరి, ఉప్పల్ :**

ఉప్పల్ MRO కార్యాలయం లో ఉప్పల్ సర్కిల్ కి చెందిన కళ్యాణ లక్ష్మి, షాది ముభారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమం లో ముఖ్య అతిథిగా హాజరైన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి. ఈ సందర్భంగానే ఆయన మాట్లాడుతూ.. కళ్యాణ లక్ష్మి, షాది ముభారక్ ద్వారా పేదింటి వారికి దోహదపడుతుంది అని ఈ పథకం చాలా మంచి పథకం అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు బన్నాల గీత ప్రవీణ్, రజిత పరమేశ్వర్ రెడ్డి, చేతన హరీశ్, BRS గ్రేటర్ నాయకులు సాయి జెన్ శేకర్, MRO నర్సింహ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ భూమిని కాపాడండి



**జయభేరి, మేడ్చల్ :**

అన్యాక్రాంతం అవుతున్న ప్రభుత్వ భూములను కాపాడాలని గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ కండ్లకోయ 9వ వార్డు కౌన్సిలర్ సముద్రాల హంసారాణి అన్నారు. రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన కార్యక్రమం లో మంగళవారం కండ్లకోయ గ్రామంలోని సర్వే నెంబర్ 30లో గల ప్రభుత్వ భూమిని కబ్జాకు గురికాకుండా చూడాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఈ భూమిని ప్రజల అవసరాల కోసం వినియోగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షుడు సముద్రాల కృష్ణా గౌడ్, నాయకులు ఎర్రోళ్ల యాదయ్య, సంతోష్, ప్రవీణ్, సంతు, నర్సింగ్ రావు, చందర్, సామయ్య తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ కు కలిసిన బెల్లంకొండ సురేష్

**జయభేరి, హైదరాబాద్:**

ప్రముఖ నిర్మాత బెల్లంకొండ సురేష్, తెలంగాణ ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డిని సచివాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన సందర్భంగా అయనకు పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డి తో కాసేపు ముచ్చటించారు. సినీ పరిశ్రమలో అందరితో కలుపుగోలుగా వుండే మీరు ఈ రోజున ముఖ్యమంత్రి అయ్యారు, పరిశ్రమ అభివృద్ధికి మీ సహాయ సహకారాలు అందించాలని కోరగా అందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించారు.



ప్రభాత జయభేరి jayabheridaily.com

# అస్తవ్యస్తంగా డ్రైనేజి వ్యవస్థ

- రోడ్డుపై నిల్వ ఉంటున్న మురుగునీరు..
- దుర్వాసనతో ప్రజల ఇక్కట్లు, పట్టించుకోని అధికారులు..

**జయభేరి, మేడ్చల్:**
గుండ్లపోచంపల్లి అయోధ్య చౌరస్తా వద్ద డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా మారింది. మురుగుకాలువల్లో చెత్తా చెదారంతో పేరుకు పోవడంతో మురుగు నీరు ముందుకెళ్లలేక రోడ్డుపై ప్రవహిస్తోంది. దీంతో రోడ్డంతా మురుగునీటితో నిండి దుర్వాసన వెదజల్లు తోందని దీంతో పరిసర ప్రాంతాల్లో నివాసం ఉండే ప్రజలకు, వాహనదారులకు ఇబ్బందిగా మారిందని గౌడవెల్లి గ్రామ మాజీ సర్పంచ్ జగన్ రెడ్డి ఆరోపించారు.మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ అయోధ్య చౌరస్తా నుండి నూతన్ కాల్ వైపు వెళ్లే దారిలో డ్రైనేజి నీరు చేరి చెరువును తలపిస్తుందాని దింతో రోడ్డుపై ప్రయాణించే వాహనదారులు గుంతలలో నిండిన నీరుతో ప్రమాదాలకు గురైతున్నారని తెలిపారు. నెలల తరబడి





రోడ్లపై మురుగు నీరు పారుతున్నా మున్సిపల్ అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. దీంతో పరిసరా ప్రాంతాల్లో నివాసం ఉండే ప్రజలు ముక్కుముసుకొని బ్రతకాల్సి వస్తుందని వాపోయారు. అస్తవ్యస్తంగా మారిన మురుగునీరు సమస్యను మున్సిపల్ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లిన ఫలితం శూన్యం అని విమర్శించారు. ఈ రోడ్డు వెంట వివిధా గ్రామాలకు నిత్యం ఎంతో మంది ప్రయాణికులు రాకపోకలు సాగిస్తుంటారని ప్రస్తుత డ్రైనేజీ పరిస్థితి చూసి ఇటుగా వెళ్తున్న ప్రజలు ముక్కున వేలేసుకుంటున్నారని జగన్ రెడ్డి పేర్కొన్నారు. మురుగు నీటి నిల్వల కారణంగా ప్రజలు రోగాలబారిన పడుతరని ఇప్పటికైనా అండర్డైనేజీ వ్యవస్థను, మరమ్మతులు చేసి సమస్యను పరిష్కరించాలని లేని యెడల ఈ సమస్యను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు.



## ఎమ్మెల్యే మల్లారెడ్డి కి శుభాకాంక్షలు తెలిపిన బిఆర్ఎస్ నాయకులు

**జయభేరి, మేడ్చల్ :**
నూతన సంవత్సరం సందర్భంగా మాజీ మంత్రి, ఎమ్మెల్యే మల్లారెడ్డి ని మేడ్చల్ మండల పలువురు బిఆర్ఎస్ పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. మంగళవారం మల్లారెడ్డి నివాసంలో మల్లారెడ్డి ని కలిసి శాలువాతో సన్మానించి, పుష్ప గుచ్ఛం అందజేసి నుతన సంవత్సర శుభాకంక్షలు తెలియజేశారు. ఎమ్మెల్యే మల్లారెడ్డి కలిసిన వారిలో మేడ్చల్ మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దయానంద యాదవ్, ప్రధాన కార్యదర్శి సుదర్శన్, మాజీ అధ్యక్షులు శ్రీనివాస్ రాజు, నాయకులు రఘుపతి రెడ్డి, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

## బలరాం నాయక్ ను కలిసిన కాంగ్రెస్ నాయకులు



**జయభేరి, ఇల్లందు :**
కామేపల్లి లో జరిగిన కోరం కనకయ్య అభినందన సభకు విచ్చేసిన మాజీ కేంద్ర మంత్రి బలరాం నాయక్ ను కలిసిన కాంగ్రెస్ మాజీ పీసీసీ సభ్యులు జానీ,మున్సిపల్ చైర్మన్ డివి, కౌన్సిలర్లు నవీన్, సుధాకర్, శ్రీనివాస్ గౌడ్, సిరాజ్ ,మహిళా నాయకురాలు రాజురీ మంజుల, గిచికొండ శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

## జెకె ఓసిలో నూతన సంవత్సర వేడుకలు



**జయభేరి, ఇల్లందు :**
సింగరేణి సంస్థ ఇల్లందు ఏరియా జెకె ఉపరితల గని వద్ద ప్రాజెక్ట్ ఆఫీసర్ బొల్లం వెంకటేశ్వర్లు అధ్యక్షతన మంగళవారం నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఏరియా జనరల్ మేనేజర్ జాన్ ఆనంద్ మాట్లాడుతూ ఈ నూతన సంవత్సరం ప్రతి ఒక్కరి జీవితాలలో వెలుగు నిండాలని కోరారు. జెకె ఉపరితల గని ఉద్యోగులు తమకు కేటాయించిన వార్షిక బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను సకాలంలో వెలికి తీసి సింగరేణిలోనే ఆదర్శంగా నిలుస్తుందని ఎటువంటి ప్రమాదాలకు తావు లేకుండా ఉద్యోగులు రక్షణతో కూడిన ఉత్పత్తి సాధించడానికి కృషి చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ పులి పూర్ణ చందర్, ప్రాజెక్ట్ ఇంజనీర్ చిన్నయ్య, సేఫ్టీ ఆఫీసర్ శివప్రసాద్, సీనియర్ పర్సనల్ అధికారి సుధాకర్, అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## దళారులను నమ్మకండి.. మున్సిపల్ చైర్మన్ డివి




**జయభేరి, ఇల్లందు :**
పట్టణంలో జరుగుతున్న ప్రజాపాలన కార్యక్రమాన్ని పరిశీలించిన మున్సిపల్ చైర్మన్ దమ్మలపాటి వెంకటేశ్వర రావు దళారులను నమ్మకండి అప్లికేషన్ల సైతం అధికారులే ఇస్తారు ఒక్క రూపాయి కూడా ప్రజల మీద భారం పడకూడదనే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం. దమ్మలపాటి వెంకటేశ్వరరావు ఇల్లందు మున్సిపల్ చైర్మన్. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొని ప్రవేశ పెట్టిన ప్రజా పాలన కార్యక్రమాన్ని ఇల్లందు శాసనసభ్యులు కనకయ్య సూచనల మేరకు ఇల్లందు మున్సిపాలిటీ పరిధిలో 7, 8, 9 వార్డులలో మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన 6 గ్యారంటీలు ప్రజలకు అందేందుకు ప్రజాపాలన దరఖాస్తులు స్వీకరణ కార్యక్రమం ప్రభుత్వం చేపట్టిందన్నారు. అర్హులందరికీ ఆరు గ్యారంటీలు ప్రభుత్వం ఇస్తుందని తెలియజేశారు. దళారులు నమ్మి ఎవరు కూడా మోసపోవద్దన్నారు. అప్లికేషన్లకు సైతం ప్రజల డబ్బు వృధా కాకుండా ప్రజా పాలన ధరఖాస్తులు ప్రభుత్వమే ఇస్తుందని తెలిపారు. ఈ యొక్క కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నవీన్ , మేనేజర్ అంకు షావలి , మున్సిపల్ కౌన్సిలర్లు అంకె పాక నవీన్ కుమార్ , రైళ్ల నాగలక్ష్మి , సామల మాధవి , కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు దొడ్డ డానియల్ సీనియర్ నాయకులు సుదర్శన్ కోరి , ఎర్ర ఈశ్వర్ , రాజూరి మంజుల , గోపగాని రాజు, మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజలకు ప్రభుత్వానికి వారదులు జర్నలిస్టులు

- ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, మున్సిపల్ చైర్మన్ డివి
- ఇల్లందు ప్రెస్ క్లబ్ ఫోన్ డైరీ ఆవిష్కరణ

**జయభేరి, ఇల్లందు :**
ఇల్లందు ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షుడు సీనియర్ జర్నలిస్టు పసుమర్తి లక్ష్మణ రావు ఆధ్వర్యంలో ముద్రించిన క్లబ్ సభ్యుల ఫోన్ డైరీ కార్డును ప్రెస్ క్ల బ్ అధ్యక్షుడు రవీందర్ యాదవ్ నాయకత్వంలో ముద్రించారు. ఈ మేరకు ప్రెస్ క్లబ్ కమిటీ ,సభ్యుల ఫోన్ డైరీ ని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు



చేతుల మీదుగా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు రవీందర్ యాదవ్, ప్రధాన కార్యదర్శి తంగిళ్ళపల్లి శ్రీనివాస చారి ,ఉపాధ్యక్షుడు కాపు సురేష్ బాబు, సహాయ కార్యదర్శి జవహరాబి, ప్రచార కార్యదర్శి సలీం సభ్యులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోరం కనకయ్య మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం సీఎం రేవంత్ రెడ్డి కృషి చేస్తారని తెలిపారు. జర్నలిస్టులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటుందని చెప్పారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అన్నీ కూడా యూనియన్లకు అతీతంగా జర్నలిస్టులకు మంజూరు చేయడం జరుగుతుందని భరోసా ఇచ్చారు. ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పనిచేసే జర్నలిస్టులకు తమ సహాయ సహకారాలు పూర్తిగా ఉంటాయని హామీ ఇచ్చారు.



# మున్సిపల్ కార్మికులు కలెక్టర్ కు వినతి పత్రం

**జయభేరి, ఇల్లందు :**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆలాను మంగళవారం తన చాంబర్లో కలసి వినతిపత్రం అందజేసిన తెలంగాణ ప్రగతి శీలా మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఐఎఫ్టియు ప్రతినిధి బృందం జిల్లా కార్యదర్శి షేక్ యాకుబ్ షావలి కలెక్టర్ కు వివరిస్తూ మూడు నెలలుగా ఇల్లందు మున్సిపల్, యన్ మమ్ అర్ కాంట్రాక్టు రిక్షా కార్మికుల వేతనాలు పెండింగ్లో ఉండటం వల్ల తీవ్ర ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. పిఆర్సి బకాయిలు 13 నెలలుగా ఇవ్వలేదన్నారు. ఎన్ ఎమ్ ఆర్ రిక్షా కార్మికుల పిఎఫ్ 2018 నుండి జమ చేయడం లేదు కాంట్రాక్టు కార్మికుల 17 నెలల పిఎఫ్ జమ చేయలేదు, ఇల్లందు మున్సిపాలిటీకి ఈ కార్మికులు అవార్డులు తెచ్చారని ఇలాంటి



కార్మికులు ఇవాళ అర్థాకళితో పని చేస్తున్నారని అన్నారు. ప్రస్తుతం కార్మికులకు పూట గడవక ఇబ్బందులు పడుతున్నారు కార్మికులు సమ్మెకు పోకముందే తమరు జోక్యం చేసుకొని కార్మికుల సమస్యలు పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ వినతి పత్రం కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు నాయని కృష్ణ సంధ్య ఉమా ఏల్లబాయి లక్ష్మి మీనా సుజాత రాజేశ్వరి పాల్గొన్నారు.

## దీపా దాస్ మున్షీకి ఘన స్వాగతం

**జయభేరి, రంగారెడ్డి :**
కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ దీపా దాస్ మున్షీ మంగళవారం హైదరాబాద్ కు చేరుకున్నారు. శంషాబాద్ విమానాశ్రయంలో దీపా దాస్ మున్షీ కి మంత్రి పొన్నం ప్రభాకర్, అంజన్ కుమార్ యాదవ్, మాజీ ఎంపీ వి హనుమంతరావు, తీన్మార్ మల్లన్న ఘనంగా స్వాగతం పలికారు. రాష్ట్ర ఇన్చార్జిగా నియమితులయ్యాక దీపా దాస్ మున్షి తొలిసారిగా రాష్ట్ర పర్యటనకు వచ్చారు.



## రేపల్లెవాడ గ్రామపంచాయతీని సందర్శించిన ఎంపీడీవో



**జయభేరి, ఇల్లందు :**
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన ఆరు గ్యారంటీల పథకాన్ని రేపల్లేవాడ గ్రామంలో 2,3 తేదీలలో నిర్వహించనున్నట్లు ఎంపీడీవో బాలరాజు తెలిపారు. మొత్తం గ్రామంలో 704 కుటుంబాల సంఖ్య ఉండగా 682 దరఖాస్తులు అందినట్లు తెలిపారు.గ్రామస్తుల నుంచి స్వీకరించిన దరఖాస్తులను స్వయంగా పరిశీలించి ఎటువంటి పొరపాట్లు లేకుండా తగు సూచనలు చేశారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ అలేం కౌసల్య, ఉప సర్పంచ్ రవి, పంచాయతీ కార్యదర్శి మోహన్, పాలకవర్గం,గ్రామస్తులు పాల్గొన్నారు

## ఘనంగా పొదెం జన్మదిన వేడుకలు



**జయభేరి, ఇల్లందు :**
ఇల్లందు పట్టణ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం మాజీ శాసనసభ్యులు, జిల్లా అధ్యక్షులు తెలంగాణ టిపిసిసి ఉపాధ్యక్షులు పోదాం వీరయ్య జన్మదిన వేడుకను పట్టణ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. వీరయ్య మంచి ఆరోగ్యంగా భగవంతుని దయవల్ల ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని కాంగ్రెస్ పార్టీకి మరిన్ని సేవలు అందించాలని కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి వారి కృషి అవసరమని ఇల్లందు పట్టణ అధ్యక్షులు దొడ్డ డానియల్ పేర్కొన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ సుదర్శన్ కోరి, పట్టణ ప్రధాన కార్యదర్శి ఎండి జాఫర్, పట్టణ ఉపాధ్యక్షులు ఐజాక్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆర్ జగన్నాథం, జీవి భద్రం, ఈశ్వర్ గౌడ్, పింగళి నరేష్, ఈసం నరసింహరావు, ఎల్ కృష్ణ, ఎండి అక్తర్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు గాలి పల్లి, స్వరూప, రాజేందర్, జాన్సన్, రామకృష్ణ, బాల ప్రసాద్. తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్ లో ట్యాంకర్ల సమ్మె ఎఫెక్టు

**జయభేరి, వరంగల్:**
లారీల సమ్మె ఎఫెక్ట్ ఉమ్మడి వరంగల్ జిల్లా బంకులపై పడింది. హనుమకొండ నగరంలో పెట్రోల్ బంకుల వద్ద భారీగా బారులుతీరిన వాహనదారులు. నగరంలో ఏ పెట్రోల్ బంక్ వద్ద చూసిన నో స్టాక్ బోర్డుల దర్శనమిస్తున్నాయి వాహనదారులు ఆందోళన చెపుతున్నారు. కేంద్రం తీసుకొచ్చిన కొత్త రోడ్డు యాక్సిడెంట్ చట్టం నిరసిస్తూ లారీ యజమానులు సమ్మెకు పిలుపునిచ్చారు.ఈ సమ్మె కారణంగా కొత్తగా వచ్చే పెట్రోల్ లారీలు ఆగిపోవడంతో నిల్వాలు కలిగిన వరంగల్ లో చాలా పెట్రోల్ బంక్ లలో నో స్టాక్ బోర్డులు ఎర్పాటు చేశారు.దీంతో పెట్రోల్ ఉన్న బంకుల వద్ద పొడవైన క్యూలు దర్శనమిచ్చాయి.

## క్రాస్ ఫైరింగ్ పై స్పందించిన మావోయిస్టులు

**జయభేరి, బీజాపూర్ :**
బీజాపూర్ జిల్లా ముద్వేడి ఎన్కౌంటర్ పై పశ్చిమ డివిజన్ నక్సలైట్ల కమిటీ కార్యదర్శి మోహన్ ప్రెస్ నోట్ విడుదల చేసారు. రోడ్డుపై నిరసన వ్యక్తం చేస్తున్న గ్రామస్థులపై పోలీసులు విచక్షణారహితంగా కాల్పులు జరిపారని ఆరోపించారు. ఈ కాల్పుల్లో అమాయక చిన్నారి సోధి బామన్ మరణించగా అతని తల్లి సోధి మాసేకు గాయాలు అయ్యాయి. ఎదురు కాల్పుల్లో ఇద్దరు పోలీసులకు కుడా గాయాలు అయ్యాయి. అమాయక బాలిక మృతి మరియు ఆమె తల్లికి క్రాస్ ఫైరింగ్లో గాయం కావడంపై పోలీసులు ప్రెస్ నోట్ విడుదల చేసారు. ఈ ఘటనలో పాల్గొన్న సైనికులను శిక్షించాలని నక్సలైట్ నాయకుడు డిమాండ్ చేశారు.

# అల్లు అర్జున్ పుష్ప.. ది రూల్ మరో తేదీన విడుదల కానుందా..?

టాలీవుడ్‌లో రాబోతున్న మోస్ట్ అవెయిటెడ్ సినిమాల్లో ఒకటి పుష్ప.. ది రూల్. సుకుమార్ దర్శకత్వంలో తెరకెక్కి బ్లాక్ బస్టర్ హిట్‌గా నిలిచిన పుష్ప.. ది రైజ్‌కు సీక్వెల్‌గా వస్తున్న ఈ మూవీలో ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ పుష్పరాజ్‌గా మరోసారి ఎంటర్‌టైన్ చేసేందుకు రెడీ అవుతున్నాడు. కాగా ఈ సినిమాను ఇండిపెండెన్స్ డే సందర్భంగా ఆగస్టు 15న విడుదల చేస్తున్నట్టు ఇప్పటికే ప్రకటించేశారు మేకర్స్. అయితే ఈ చిత్రం మరో తేదీన విడుదల కాబోతుందంటూ వార్తలు ఊపందుకున్నాయి. ఇవన్నీ వట్టి పుకార్లేనని చిత్రయూనిట్ కొట్టిపారేసింది. సుకుమార్ డైరెక్టోరియల్ వెంచర్ అనుకున్న సమయానికి స్వాతంత్ర్య దినోత్సవ కానుకగా ప్రేక్షకుల ముందుకు రాబోతుందని తాజా సమాచారం. మరోవైపు ఇదే రోజు బాలీవుడ్ యాక్టర్లు అజయ్ దేవ్‌గన్, రణ్‌వీర్ సింగ్, అక్షయ్ కుమార్, దీపికాపదుకొనే, కరీనా కపూర్, టైగర్ ష్రాఫ్, అర్జున్ కపూర్ ప్రధాన పాత్రల్లో రోహిత్ శెట్టి డైరెక్ట్ చేస్తున్న Singham Again గ్రాండ్‌గా థియేటర్లలో విడుదల కానుంది. మరి ఈ వార్తల నేపథ్యంలో పుష్ప.. ది రూల్ సోలోగానే విడుదలవుతుందా..? Singham Again విడుదల తేదీని మేకర్స్ ఏమైనా మారుస్తారా..? లేదంటే పుష్ప.. ది రూల్‌తో పోటీలోకి దించుతారా..? అనేది తెలియాలంటే మరికొన్ని రోజులు వెయిట్ చేయాల్సిందే. ఒకవేళ ఈ రెండు సినిమాలు ఒకేసారి విడుదలైతే మాత్రం రెవెన్యూపై భారీ ప్రభావం చూపే అవకాశాలున్నాయని ట్రేడ్ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. పుష్ప.. ది రూల్ కోసం రాక్ స్టార్ దేవీ శ్రీ ప్రసాద్ నుంచి ఫస్ట్ పార్టును మించిపోయే మరో చార్ట్ బస్టర్ ఆల్బమ్ రాబోతుందని ఇన్‌సైడ్ టాక్.ఈ మూవీని మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్ భారీ బడ్జెట్‌తో తెరకెక్కిస్తోంది. ఫస్ట్ పార్టులో శ్రీవల్లిగా నటించిన కన్నడ సోయగం రష్మిక మందన్నా సీక్వెల్‌లో మరోసారి ఫీ మేల్ లీడ్ రోల్‌లో కనిపించనుంది.





# అందుకే సినిమాలకు విరామం!

మలయాళ భామ సంయుక్తమీనన్‌ను టాలీవుడ్‌లో అదృష్ట నాయికగా అభివర్ణిస్తారు. 'భీమ్లానాయక్'తో తెలుగులో ఎంట్రీ ఇచ్చిన ఈ సొగసరి.. అనంతరం బింబిసార, సార్, విరూపాక్ష చిత్రాలతో వరుస విజయాలను సొంతం చేసుకుంది. ఇటీవలే 'డెవిల్' చిత్రంతో ప్రేక్షకుల ముందుకొచ్చింది. తాజాగా ఈ అమ్మడి పెళ్లికి సంబంధించిన వార్తలు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి. ఈ ఏడాదిలో పెళ్లిపీటలెక్కే ఆలోచనలో ఈ అమ్మడు ఉందని..అందుకే కొత్త సినిమాలను అంగీకరించడం లేదని వార్తలొస్తున్నాయి. అయితే సంయుక్తమీనన్ సన్నిహితులు మాత్రం అవన్నీ సోషల్‌మీడియాలో వస్తున్న పుకార్లు మాత్రమేనని, బిజీ షెడ్యూల్‌కు కాస్త విరామం ఇవ్వాలనే ఉద్దేశ్యంతో కొత్త ప్రాజెక్ట్‌లను అంగీకరించడం లేదని చెబుతున్నారు. ఈ పెళ్లి వార్తల్లో నిజమెంతో తెలియాలంటే ఈ భామ స్పందించాల్సిందేనని అభిమానులు కోరుకుంటున్నారు.



# ప్రియాంకా మోహన్.. ట్రెండింగ్‌లో వీడియో

న్యాచురల్ స్టార్ నాని నటించిన గ్యాంగ్‌లీడర్ సినిమాతో తెలుగు ప్రేక్షకులకు హాయ్ చెప్పింది కోలీవుడ్ భామ ప్రియాంక ఆరుళ్ మోహన్. తొలి సినిమాతోనే తెలుగులో సూపర్ ఫ్యాన్ ఫాలోయింగ్ సంపాదించుకుంది. ఆ తర్వాత నానితో కలిసి శ్రీకారంలో నటించింది. ఈ బ్యూటీ ప్రస్తుతం పవర్ స్టార్ పవన్ కల్యాణ్ నటిస్తోన్న ఓజీలో ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. దీంతోపాటు ధనుష్ కాంపౌండ్ నుంచి వస్తున్న కెప్టెన్ మిల్లర్‌లో కీలక పాత్రలో నటిస్తోంది. నెట్టింట సూపర్ క్రేజ్ ఉన్న ఈ భామ తమిళనాడులో ఇన్‌కమ్ ట్యాక్స్ ఆఫీస్ సెలబ్రేషన్ ఈవెంట్‌లో పాల్గొన్నది. టాలెంటెడ్ యాక్టర్ కమ్ డైరెక్టర్ ఎస్‌జే సూర్య కూడా ఈవెంట్‌కు హాజరయ్యాడు. ఈ సందర్భంగా ఇద్దరూ కలిసి ధనుష్ ఫేవరెట్ ట్రాక్‌కు సింపుల్‌గా డ్యాన్స్ చేసి.. అందరినీ ఇంప్రెస్ చేశారు. ఇప్పుడీ వీడియో నెట్టింట వైరల్ అవుతోంది. కన్నడ సినిమాతో సిల్వర్ స్క్రీన్‌పై మెరిసిన ప్రియాంకా మోహన్ ప్రస్తుతం తెలుగు, తమిళ భాషల్లో బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో ఫుల్ బిజీగా మారిపోయింది. ఈ బ్యూటీ ప్రస్తుతం నానితో రెండో ప్రాజెక్ట్ సరిపోదా శనివారం సినిమాలో నటిస్తోండగా.. షూటింగ్ దశలో ఉంది. వివేక్ ఆత్రేయ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ చిత్రానికి సంబంధించిన షూటింగ్ ఇటీవలే హైదరాబాద్‌లో షురూ అయింది.నాని, ప్రియాంకా మోహన్ కాంబోలో వచ్చే సన్నివేశాలను చిత్రీకరిస్తుండగా.. షూటింగ్ లొకేషన్‌లో తీసిన స్టిల్ ఇప్పటికే నెట్టింట వైరల్ అవుతోంది. ఈ చిత్రంలో కోలీవుడ్ స్టార్ యాక్టర్ ఎస్‌జే సూర్య కీలక పాత్రలో నటిస్తున్నాడు. యూనిక్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కుతున్న ఈ చిత్రానికి జేక్స్ బిజోయ్ సంగీతం అందిస్తున్నాడు. అంటే సుందరానికి తర్వాత నాని, వివేక్ ఆత్రేయ కాంబోలో వస్తున్న సినిమా కావడంతో ఈ మూవీపై క్యూరియాసిటీ అంచనాలు భారీగానే ఉన్నాయి.

# అఫీషియల్.. తెలుగు వెర్షన్ రిలీజ్ డేట్ ఇదే

కోలీవుడ్ హీరో శివకార్తికేయన్ నటిస్తోన్న చిత్రాల్లో ఒకటి అయలాన్. ఆర్ రవికుమార్ డైరెక్ట్ చేస్తున్న ఈ మూవీలో టాలీవుడ్ బ్యూటీ రకుల్ ప్రీత్ సింగ్ హీరోయిన్‌గా నటిస్తోంది. ఇప్పటికే మేకర్స్ లాంఛ్ చేసిన అయలాన్ ఫస్ట్ లుక్ పోస్టర్‌లో శివకార్తికేయన్ గగనంలో విహరిస్తుండగా.. అతడితోపాటే ఏలియన్ కూడా వెళ్తోంది. అయలాన్ చిత్రాన్ని పొంగళ్ 2024 కానుకగా విడుదల చేయనున్నట్టు ఇప్పటికే మేకర్స్ ప్రకటించేశారు. తాజాగా టీజర్ అప్‌డేట్ అందించి మూవీ లవర్స్‌ను ఖుషీ చేస్తోంది శివకార్తికేయన్ టీం. తాజాగా అయలాన్ తెలుగు వెర్షన్ రిలీజ్ డేట్‌పై నెలకొన్న డైలామాకు తెరదించారు. అయలాన్ తెలుగు వెర్షన్ జనవరి 12న సంక్రాంతి సందర్భంగా విడుదల చేస్తున్నట్టు ప్రకటిస్తూ కొత్త లుక్ విడుదల చేశారు. ఈ లుక్ నెట్టింట వైరల్ అవుతోంది. సైన్స్ ఫిక్షన్ జోనర్‌లో ఇంట్రెస్టింగ్ ఎలిమెంట్స్‌తో సాగే సినిమాలో శివకార్తికేయన్ ఇదివరకెన్నడూ కనిపించని విధంగా డిఫరెంట్ అవతార్‌లో కనిపించబోతున్నట్టు ఇప్పటివరకు విడుదల చేసిన టీజర్, ఫస్ట్ లుక్ పోస్టర్లు చెబుతున్నాయి. ఈ చిత్రానికి మ్యూజిక్ సెన్సేషన్, ఆస్కార్ విన్నర్ ఏఆర్ రెహమాన్ సంగీతం అందిస్తున్నాడు. అయలాన్‌లో శరద్ కేల్కర్, ఇషా కొప్పికర్, భానుప్రియ, యోగి బాబు, కరుణాకరన్, బాల శరవణన్ ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. శివకార్తికేయన్ మరోవైపు రాజ్‌కుమార్ పెరియసామి దర్శకత్వంలో ఓ సినిమా కూడా చేస్తున్నాడు. SK21గా వస్తున్న ఈ మూవీలో సాయిపల్లవి హీరోయిన్‌గా నటిస్తోంది. షూటింగ్ దశలో ఉన్న ఈ సినిమాకు సంబంధించిన కొత్త అప్‌డేట్ రావాల్సి ఉంది.




Printed and Published & Owned by MOTHE RAGHU THIRUPATHI REDDY, Printed at DOLPHIN GRAPHICS, #24-88/1, L.N. Colony, IDA Uppal, Hyderabad, Medchal-Malkajgiri, telangana-500039.
Publishedat # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500039. Editor: M. R. Thirupathi Reddy. Cell: 9391 544 889 RNI No: TELTEL12264. email: jayabherinews@gmail.com, www.jayabheridaily.com